


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 290 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 31-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు




## ఇంజనీరింగ్ విద్య క్రిమినల్ వేస్ట్!

**- 2034 వరకు ముఖ్యమంత్రిగా నేనే ఉంటా -**
**ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్):** "మీ ఊర్లో ఎవరైనా ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థి ఉంటే.. ఒక తెల్ల కాగితం ఇచ్చి ఉద్యోగం కోసం దరఖాస్తు పత్రం రాయమనండి.. రాయలేరు.. అలాంటివారు రాష్ట్రంలో ఏటా వేల సంఖ్యలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. వారికి ఉద్యోగాలెలా వస్తాయి? ఇంజనీరింగ్ విద్య క్రిమినల్ వేస్ట్. ఇక్కడ తప్పు కేవలం విద్యార్థిదే కాదు.. వారికి సరైన చదువు చెప్పలేకపోతున్నాం. ఇన్నాళ్లు సరిగా నైపుణ్యాలు నేర్పించలేకపోయాం. సరిగా చెబితే ఎందుకు నేర్చుకోరు" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

అందుకే ఈ అంశంపై తమ ప్రభుత్వం తీవ్రంగా దృష్టిసారించిందని చెప్పారు. రాష్ట్రంలోని 22 ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో 24వేల విద్యార్థులు ఉన్నారని, వారిలో నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపును తాను బాధ్యతగా తీసుకున్నానని, విద్యాశాఖలో ప్రక్షాళన కోసమే నా వద్ద పెట్టుకున్నానని స్పష్టం చేశారు. జర్మనీ, ఫిన్లాండ్‌లలో అత్యుత్తమ విద్యా విధానాలను అధ్యయనం చేసి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమావేశమై మాట్లాడారు.

## క్లీన్ ఎనర్జీ.. కేరాఫ్ ఏపీ..!

**- స్వచ్ఛ ఇంధనంలో సౌదీ అరేబియా స్థాయికి - అనంతపురం జిల్లా కనేకల్లు వద్ద 400 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు - టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్, సుజ్లాన్ గ్రూప్ ఏర్పాటు**




**కర్నూలు, జులై 30 (వన్‌నేషన్):** స్వచ్ఛ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను మరో సౌదీ అరేబియాగా మార్చాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి లోకేశ్ అన్నారు. టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) సుజ్లాన్ గ్రూప్‌తో కలిసి సుమారు రూ.5,750 కోట్ల వ్యయంతో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో కలసి ఆయన గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరులో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు బహిరంగ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ.. వంటి అంతర్జాతీయ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ.. వంటి భారతీయ దిగ్గజ కంపెనీలు కూడా రాష్ట్రంలో విస్తరిస్తున్నాయని వివరించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఒక్క సంవత్సరంలోనే ఏపీలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందన్నారు. పారిశ్రామిక వర్గాల్లో విశ్వసనీయతను పునరుద్ధరించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పునరుత్పాదక ఇంధన రంగం అస్తవ్యస్థంగా ఉండేదన్నారు.

## ఎల్లంపల్లి మళ్లీ హిట్

**- రివర్స్ పంపింగ్ వాదన మళ్లీ ఫెయిల్**



**హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్):** గోదావరి నీటిని మేడిగడ్డ వద్ద నుంచి రివర్స్‌లో ఎత్తిపోస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుందన్న వాదనకు ప్రకృతే సమాధానం చెప్పిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ఒక్క చుక్క నీటిని ఎత్తిపోయకుండానే ఎగువన కురిసిన వర్షాలు, కడెం ప్రాజెక్టు నుంచి వచ్చిన భారీ వరదతో ఎల్లంపల్లి నిండిపోవడాన్ని ప్రస్తావిస్తున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువ కావడంతో గురువారం రాత్రి 30 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపాయి. గోదావరి బేసిన్‌లోని కీలక ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లికి భారీ వరదతో ప్రభుత్వంలో సంబురం మొదలైంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవవని, క్లిష్ట పరిస్థితులు ఉంటాయనే సంకేతాలతో కలవరానికి గురైన ప్రభుత్వం.. తాజా వరదతో ఊపిరి పీల్చుకుంది.



హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్): వెంకటాపూర్ సర్పంచ్ నారాయణ కల్పిన తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులు సాజిదా సికిందర్ వరంగల్ శోభా అక్క పరమద అక్క సుజాత తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులు

## సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం చేయాలి



**సిరిసిల్ల, జులై 30 (వన్‌నేషన్):** సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సూపర్ ఎల్‌నినోపై రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన పీపీటిని ప్రదర్శించారు. జిల్లా ఎల్‌నినో ప్రణాళిక, తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా పరిధిలోని ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయి, వాటిలో నీటిమట్టం, జిల్లాలో ఎన్ని ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో ప్రభావం దక్షిణ భారత దేశంపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. ఇప్పుడు రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి మాత్రమే వచ్చే ఏడాది జూలై వరకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో కురిసిన వర్షం పంటలకు కొంత మేలు చేస్తుందని, కానీ పంట పూర్తిగా చేతికి వచ్చే వరకు ఉపయోగపడదని తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# హోర్ముజ్ జలసంధి సంక్షోభం: భారత ఇంధన భద్రతకు ఎదురైన సవాలు

**హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్):** 2026లో హోర్ముజ్ జలసంధి మూసివేయబడటంతో భారత్‌కు ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఏర్పడింది. అయితే, దీర్ఘకాలిక ప్రణాళికలు మరియు ఇంధన వనరుల వైవిధ్యీకరణ వల్ల దేశం పెద్ద ఇంధన సంక్షోభాన్ని నివారించింది. ప్రభుత్వం వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను (ప్రా=) విస్తరించి, అమెరికా, రష్యా, పశ్చిమ ఆఫ్రికా వంటి దేశాల నుంచి ముడి చమురు దిగుమతులను పెంచింది. అలాగే, రిఫైనరీల సామర్థ్యాన్ని మెరుగుపరచింది. ఈ చర్యలతో భారత్ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసుకొని, పశ్చిమ ఆసియాలోని భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించగలిగింది.

### విశ్లేషణాత్మక అంశం: స్థిరత్వానికి కారణాలు (సంక్షిప్తంగా)

2026లో హోర్ముజ్ జలసంధి దిగ్బంధం సమయంలో భారత్ గల్ఫ్ దేశాలపై ఆధారాన్ని తగ్గించి తన ఇంధన భద్రతను కాపాడుకుంది. దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా చమురు దిగుమతులను విభిన్నీకరించి, రిఫైనరీలను వివిధ రకాల ముడి చమురును శుద్ధి చేసేలా ఆధునికీకరించింది. అలాగే, దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని రోజుకు 32,000 నుంచి 54,000 మెట్రిక్ టన్నులకు పెంచింది. ఈ చర్యల వల్ల జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోలిస్తే భారత్ ఇంధన కొరతను నివారించి, స్థిరమైన ఇంధన సరఫరాను కొనసాగించగలిగింది.

### వ్యూహాత్మక దృక్పథం

భారతదేశం భవిష్యత్తులో ఇంధన భద్రత కోసం దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి, కంప్రెస్డ్ బయోగ్యాస్ (CBG) వినియోగాన్ని పెంచడంతో పాటు ప్రత్యామ్నాయ పైప్‌లైన్ మార్గాలను అభివృద్ధి చేయాలి. 2026 హోర్ముజ్ సంక్షోభం భారత్‌కు సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉందని నిరూపించింది. దీర్ఘకాలిక ఇంధన భద్రత కోసం దేశీయ ఆవిష్కరణలు, వికేంద్రీకృత ఉత్పత్తి, మరియు బలమైన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడం అవసరం.

# సర్ ప్రక్రియలో డోర్ టు డోర్ కార్యక్రమం



**బాలాపూర్, జులై 30 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ ఆదేశాల మేరకు, సర్ ప్రక్రియలో భాగంగా నాదరుల్ డివిజన్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బిఎల్వో లతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం అసెంబ్లీ యాత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, 57వ నాదర్ గుల్ డివిజన్ పొలిటికల్ కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్. ఇప్పటి వరకు సర్ ఫారాలు తీసుకోని వారికి వారి ఫారాలు అందజేశారు.

# ఆర్ఎస్ పెండేకల్లు ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నెలకొల్పాలని వినతి పత్రం



**తుగ్గలి, జులై 30 (వన్ నేషన్):** మండల పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్లు లో ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నూతన భవనాన్ని నెలకొల్పాలని కోరుతూ గురువారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణానికి వచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారికి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు విద్యార్థుల తరపున తమ వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ గతంలో ఆర్ఎస్ పెండేకల్లులో సొంత భవనం కలిగిన సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఉండేదని అయితే గత ప్రభుత్వం ఆయాంలో ఆ హాస్టల్ మూసివేయడంతో ఆ హాస్టల్ భవన సముదాయం కూడా మరమ్మతలకు నోచుకోక కూలిపోయిందని దీంతో అక్కడ గత కొంతకాలం హాస్టల్ ఉండేది కాదని అయితే విద్యార్థుల కోరిక వారి తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ప్రస్తుతం తాత్కాలిక రెంటెడ్ భవనంలో 150 మంది విద్యార్థులతో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ కొనసాగుతుందని అయితే అక్కడ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన సాంఘిక సంక్షేమ ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ నెలకొల్పాలని. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని కోరారు. దీంతో నారా లోకేష్ స్పందిస్తూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అక్కడ సాంఘిక సంక్షేమ శాఖ ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ నూతన భవనాన్ని నెలకొల్పేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నాదర్‌గుల్ 57వ డివిజన్‌లో ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలన కార్యక్రమం



**నాదర్‌గుల్, జులై 30 (వన్ నేషన్):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాదర్‌గుల్ 57వ డివిజన్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దీూాలు మరియు BLOలతో కలిసి ఓటరు జాబితా (Electoral Roll) పరిశీలన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఓటరు జాబితాలోని ఎండార్స్‌మెంట్ ఫారాలు సంబంధిత వారందరికీ అందించి, వారి వివరాలను ఫోన్ ద్వారా నిర్ధారించడం జరిగింది. అలాగే డూప్లికేట్ ఓట్లు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, ఉన్నట్లయితే సంబంధిత వివరాలను నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా నకిలీ (ఫేక్) ఓట్లను గుర్తించి మార్కింగ్ చేసి, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యల కోసం సిద్ధం చేయడం జరిగింది. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అంగన్వాడి వర్కర్లకు పని భారం తగ్గించాలి



**ఎమ్మిగనూరు, జులై 30 బి కాసిం (వన్‌నేషన్ ప్రతినిధి):** అంగన్వాడి వర్కర్లకు పని భారం తగ్గించాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కర్నూలు జిల్లా ఆర్జెడి కి గురువారం నవ చేతన యాప్‌ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ మాట్లాడుతూ ఏళ్ల తరబడి అంగన్వాడి వర్కర్లతో ప్రభుత్వం పనిచేయిస్తున్నదని, పనికి తగ్గ వేతనం మాత్రం పెంచడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. 2024లో 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం ఏం న్యాయమని ప్రశ్నించారు. రోజుకో కొత్త యాప్ అంగన్వాడి వర్కర్లకు ఇచ్చి పని భారాన్ని పెంచడాన్ని తీవ్రంగా నిరసించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు నెలకు ఇవ్వాలని కనీస వేతన కమిటీ సిఫార్సును కూడా అమలు చేయకపోవడం కార్మికులతో వెట్టిచాకిరి చేయించడానికి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం గ్రాడ్యుటీ చట్టాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా అమలు చేయాలని కోరారు. నవచైతన యాప్ ను కొత్తగా తీసుకువచ్చారని దీనివల్ల అంగన్వాడీలకు మరింత పరివారం పెరిగిందని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మాటను నిలబెట్టుకోవాలని తెలిపారు. అంగన్వాడీలపై రాజకీయ ఆధిపత్యంతో అనేక ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక సమస్యలతో బాధపడుతూ ఈనెల 31న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. అంగన్వాడి వర్కర్లందరూ చలో కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు పి. గోవిందు, బి. రాముడు, అంగన్వాడి వర్కర్ యూనియన్ )(సిఐటియు) ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైలజ, ఉపాధ్యక్షురాలు శిరోమణి పాల్గొన్నారు.

# తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో 'రెనాఫ్లెక్స్' ఫైబర్ సిమెంట్ బోర్డుల విక్రయాలు ప్రారంభం

**- ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటలో కేవలం 12 నెలల రికార్డు సమయంలో రూ. 350 కోట్లతో నిర్మించిన బిల్డింగ్ మెటీరియల్స్ ప్లాంట్ - భారతదేశంలో అధునాతన 'లామినార్ ఫ్లో టెక్నాలజీ' పరిచయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పాటు దక్షిణాదిలో అత్యుత్తమ ఫైబర్ సిమెంట్ బోర్డుల అవసరాలు తీర్చే తయారీ కేంద్రం ఇది..**




**హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్):** తెలుగు రాష్ట్రాలలో అత్యుత్తమ నాణ్యత కలిగిన బిల్డింగ్ సొల్యూషన్స్ అందించడమే లక్ష్యంగా రెనాకాన్ 'రెనాఫ్లెక్స్' ఫైబర్ సిమెంట్ బోర్డుల విక్రయాలను అధికారికంగా ప్రారంభించింది. ఈరోడ్‌కు చెందిన రెనాటస్ గ్రూప్‌కు చెందిన ప్రముఖ బిల్డింగ్ మెటీరియల్స్ బ్రాండ్ 'రెనాకాన్' ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటలో రూ. 350 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ అత్యాధునిక ప్లాంట్‌ను కేవలం 12 నెలల రికార్డు సమయంలో నిర్మించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఏఏసీ బ్లాక్స్, ఫైబర్ సిమెంట్ బోర్డ్ తయారీ కేంద్రం. ప్రపంచస్థాయి 'లామినార్ ఫ్లో టెక్నాలజీ'తో పని చేసే ఈ ప్లాంట్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన ఏఏసీ బ్లాక్స్, ర్యాపిడ్ వాల్ ప్యానెల్స్, రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డులను తయారు చేస్తారు. ఇవి నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రాజెక్టులలో వేగవంతమైన, సురక్షితమైన, పర్యావరణ అనుకూల నిర్మాణాలకు ఎంతగానో తోడ్పడతాయి. ఏడాదికి 60,000 మెట్రిక్ టన్నుల ఫైబర్ సిమెంట్ బోర్డుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ నాయుడుపేట ప్లాంట్ ద్వారా 1,000 పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అధిక నిర్మాణ స్థిరత్వం, మృదువైన ఫినిషింగ్, సుదీర్ఘ మన్నికను అందిస్తాయి. ఇవి పార్టిషన్లు, ఫాల్స్ సీలింగ్‌లు, ఫాసాడ్‌లు, తడి ప్రదేశాలు (బాత్‌రూమ్‌లు వంటివి), ప్రిఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలు, మోడ్యులర్ ఇంటీరియర్‌లకు ఎంతో అనువుగా ఉంటాయి. పట్టణాభివృద్ధి, పారిశ్రామిక మౌలిక వసతులు, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, వైద్య సదుపాయాలు, ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టుల కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగం నుంచి బలమైన డిమాండ్ వస్తుందని కంపెనీ భావిస్తోంది. 'రెనాఫ్లెక్స్' ఆధునిక 'డ్రై-వాల్' నిర్మాణాలకు మద్దతుగా రూపొందించబడింది. ఇది కార్మికుల కొరత సమస్యను పరిష్కరిస్తుంది. వేగవంతమైన ప్రాజెక్టు నిర్వహణకు, మెరుగైన పర్యావరణ అనుకూలతకు (సస్టెయినబిలిటీ) దోహదపడుతుంది. రెనాకాన్ ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై దృష్టి సారించింది.

రెనాకాన్ తమిళనాడులోని ఈరోడ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న 'రెనాటస్ ప్రొకాన్ ప్రైవేట్ లిమిటెడ్' కు చెందిన ప్రముఖ బిల్డింగ్ మెటీరియల్స్ బ్రాండ్. ఇది ఆధునిక నిర్మాణ రంగానికి కావాల్సిన వినూత్నమైన, అత్యుత్తమ నాణ్యత కలిగిన ఏఏసీ బ్లాక్స్, ర్యాపిడ్ వాల్ ఏఏసీ శాండ్‌విచ్ ప్యానెల్స్, రెనాఫిక్స్ డ్రైమిక్స్ ప్రొడక్ట్స్, రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డులను తయారు చేస్తోంది. రెనాటస్ గ్రూప్ భారతదేశంతో పాటు విదేశాలలో కూడా పలు కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్మించింది. వీటిలో రాజమండ్రి విమానాశ్రయం, చెన్నైలోనే అత్యంత ఎత్తైన వాణిజ్య సముదాయాలలో ఒకటైన చెన్నై సెంట్రల్ టవర్, మాల్దీవులలోని 'గాఫు ఎయిర్‌పోర్ట్' ప్రాజెక్ట్ ఉన్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సుస్థిరమైన ఆవాసాల నిర్మాణంలో తమ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ ఈ గ్రూప్ కోయంబత్తూరులో 'వరం' పేరుతో తమ ప్రతిష్టాత్మక రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించింది.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# పీఅండ్ టీ కాలనీలో నాలాపై స్లాబ్ ను వెంటనే పూర్తి చేయండి

**అధికారులతో టీపీసీసీ చైర్మన్ మధుయాష్కీగౌడ్**



ఎల్బీనగర్ ప్రతినిధి, జూలై 30 (వన్ నేషన్ న్యూస్): గౌరవనీయులు మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ గడ్డి అన్నారం డివిజన్‌లోని పీఎన్‌టీ కాలనీ, హుస్సేన్ మటన్ షాప్ చౌరస్తా వద్ద రోడ్డు తవ్వి వదిలేసిన సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు.

సరూర్‌నగర్ చెరువుకు అనుసంధానంగా ఉన్న డ్రెయిన్ వద్ద చాంబర్‌లో గుర్రెపు డెక్క ఇరుక్కుపోయిన పరిస్థితిలో నాలా స్లాబ్‌ను తొలగించి, వాటర్‌ప్రూఫింగ్ పనులు నిర్వహించిన అనంతరం తిరిగి స్లాబ్‌ను అమర్చకుండా వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మధుయాష్కీ గౌడ్ కి వివరించి ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై స్పందించిన మధుయాష్కీ గౌడ్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. డిప్యూటీ కమిషనర్, ఈఈ లతో మాట్లాడారు. వెంటనే నాలపై కొత్త స్లాబ్ ను వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలన్నారు. రానున్న తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగ అయిన ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వెంటనే ఆ చాంబర్‌పై స్లాబ్ పనులు పూర్తి చేసి ప్రజలకు రాకపోకలు చేసేలా ఇబ్బందులను తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు, సీనియర్ నాయకులు తులసి శ్రీనివాస్, పార్టీ మాజీ అధ్యక్షులు బద్దుల వేణుగోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ నాథ్ గౌడ్, బబ్బురి ఆనంద్ కుమార్, పండరీనాథ్, శరత్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గానమే జీవన ధ్యేయంగా...

## పదవీ విరమణ తర్వాత కూడా సంగీత సేవలో యర్రంశెట్టి గణేష్

**సినారె జయంతి వేడుకల్లో ఆలపించిన గానామృతం -ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న ప్రముఖ రిటైర్డ్ లెక్చరర్ యర్రంశెట్టి గణేష్**



హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్): వృత్తిగా విద్యాబోధనను ఎంచుకుని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ప్రముఖ రిటైర్డ్ లెక్చరర్ యర్రంశెట్టి గణేష్, పదవీ విరమణ అనంతరం కూడా తన చిరకాల అభిరుచైన సంగీతాన్ని విడిచిపెట్టకుండా కళాసేవలో ముందుకు సాగుతున్నారు. వయసు పెరిగినా కళాపట్ల ఆయనకున్న అంకితభావం ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించారు.

"సాహితీ కళా సేవా సమితి" ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతి ఉత్సవాలు -- సినారె సాహితీ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో యర్రంశెట్టి గణేష్ పాల్గొని తన మధుర గానంతో సభను అలరించారు. విద్యారంగంలోనూ, సామాజిక సేవలోనూ విశేష సేవలు అందించిన యర్రంశెట్టి గణేష్ తన సేవలకు అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు. జిల్లా ఉత్తమ లెక్చరర్ అవార్డు, లిలిఆంధ్ర విశ్వవిద్యాలయం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ (ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో) రాష్ట్ర ఉత్తమ లెక్చరర్ అవార్డు, జేడీ లక్ష్మీనారాయణ మరియు అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి జయశంకర్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ లెక్చరర్ అవార్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లైఫ్‌టైమ్ అచీవ్ మెంట్ అవార్డు, అలాగే లిలిమదర్ థెరిసా గ్లోబల్ ఫౌండేషన్ సేవారత్న అవార్డు వంటి అనేక గౌరవాలు ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. 'పదవీ విరమణ జీవితానికి ముగింపు కాదని, అభిరుచికి వయసు అడ్డుకాదని ఆయన జీవితం యువతకు, కళాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. విద్య, సేవ, సాహిత్యం, సంగీతం అనే నాలుగు రంగాల్లో సమాన ప్రతిభ కనబరిచిన యర్రంశెట్టి గణేష్ వంటి వ్యక్తులు సమాజానికి అరుదైన ఆస్తి అని కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు కొనియాడారు.

# భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



మేడిపల్లి /జులై 30,/వన్ నేషన్ : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, తదితరులు భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లోని ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ఫారం లు అందించారు. అనంతరం ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బీఎల్ఓ లకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు రాకేష్, అనిత ,సుశీల, బాబు, నరేందర్, బి ఎల్ ఏ లు, డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల స్థాయి సమీక్ష సమావేశం




యాదాద్రి జిల్లా : రామన్నపేట జులై 30, (వన్ నేషన్): రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడం.అరుతడి (ప్రత్యామ్నాయ) పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి శోభారాణి మాట్లాడుతూ, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రతి గ్రామంలో జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ (పత్తి కుంట), ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణం చేపట్టడంతో పాటు, రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని సర్పంచులు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి ,ఎంపీడీఓ రాములు ,తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ,ఎంపీఓ రఫీ , ఏపీఓ వెంకన్న,ఏఐవి విజాజ్ అలీ ఖాన్, ఏపీఎం జానీ ,అలాగే మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సంఘం.అధ్యక్షురాలు,సి.సిలు,ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నాగోల్ పీఎస్‌లో బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు ఎస్సైలు




ఎల్బీనగర్ ప్రతినిధి, జూలై 30 (వన్ నేషన్): నాగోల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్లు సూర్య నాయక్, మమతారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సమక్షంలో వారు రిపోర్ట్ చేయగా, విధుల బాధ్యతలను అప్పగించారు. 2014 బ్యాచ్‌కు చెందిన సూర్య నాయక్ గతంలో చిక్కడపల్లి, బేగంపేట, తిరుమలగిరి, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్లతో పాటు మల్కాజిగిరి ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించారు. రోడ్డు భద్రత విభాగానికి బదిలీ అయిన ఎస్సై వేణుగోపాల్ స్థానంలో 2024 బ్యాచ్‌కు చెందిన మమతారెడ్డి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ నుంచి నాగోల్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు అధికారులను సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అభినందించి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా విధులు నిర్వహించాలని సూచించారు.

# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, జూలై 30 (వన్ నేషన్ న్యూస్): ఆగస్టు 3వ తేదీతో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ముగియనున్న సందర్భంగా, రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్ మరియు సాయి నగర్ కమ్యూనిటీ హాల్‌లలో కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, పత్రాల పరిశీలన, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అర్హులైన ప్రతి ఓటరు వెంటనే అవసరమైన పత్రాలతో ఎస్.ఐ.ఆర్ కేంద్రాలను సందర్శించి తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీవాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గురురాజ్ దేశాయ్, బిజెపి నాయకులతో చర్చ




ఎమ్మిగనూరు జూలై 30 కే యం డి యూసుఫ్ (వన్ నేషన్):ఎమ్మిగనూరు నియోజకవర్గ అసెంబ్లీ కార్యాలయాన్ని కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ గొందిపల్లె మాలతి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గంలో చేపట్టాల్సిన సంస్థాగత బలోపేత చర్యలు, ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్‌తో మరియు బిజెపి నాయకులతో చర్చించారు... ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బి ఎల్ నారాయణ, నందవరం మండలం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, మహిళా మోర్చా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల రవి నాయుడు, బిజెపి నందవరం మండలం ఎస్సీ మోర్చా అధ్యక్షులు కల్లెల శివ బిజెపి నాయకులు రంగస్వామి, మరియు బిజెపి కార్యకర్తలు సోషల్ మీడియా కన్వీనర్ వాల్మీకి దండు వీరేష్ పాల్గొన్నారు..

# డాక్టర్ భాస్కర్ రావు కనతాలకు ఘన సన్మానం

## బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని స్పష్టీకరణ...



హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులైన డాక్టర్ భాస్కరరావు కనతాలను పార్టీ రంగారెడ్డి జిల్లా నాయ కులు మరియు లింగోజు గూడ నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భాస్కరరావు కు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపే తానికి డాక్టర్ భాస్కర్ రావు చేస్తున్న కృషిని కొనియాడా రు. జిల్లా అభివృద్ధిలో, ప్రజా సమస్య ల పరిష్కారంలో ఆయన పాత్ర కీలకమని వారు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ రావు కనతాల మాట్లాడు తూ"నన్ను గౌరవించి, ప్రత్యేకంగా నా నివాసానికి వచ్చి సత్కరించిన జిల్లా మరియు డివిజన్ నాయకు లకు హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో బొల్లె శ్రీనివా స్ రావు బీజేపీ కౌన్సిల్ మెంబర్, ఆర్ ఆర్ అర్బన్, కిరణ్ లింగోజుగూడ డివిజ న్ అధ్యక్షుడు, రామకృష్ణ ఆర్ ఆర్ అర్బన్ డివిజన్ కార్యవర్గ సభ్యులు, పి. జగదీష్, బన్సీలాల్, ఎం. కుమార్, ఎం. నాగరాజు, పెంటయ్య గౌడ్, కాశి యాదవ్, వి. రాములు గౌడ్ మరియు డాక్టర్ శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తల ఉత్సాహ పూరిత నినాదాలతో ఈ సన్మాన కార్యక్రమం సందడి గా సాగింది.

# బాల కార్మికుల వినియోగం పై పోలీసుల ఉక్కుపాదం

## పీర్జాదిగూడలో యజమాని పై సస్పెక్ట్ షీట్ నమోదు





మేడిపల్లి /జూలై 30/ వన్ నేషన్ : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే దిశగా అధికా రులు కఠిన చర్యలకు ఉప క్రమించారు. పదేపదే బాల కార్మికులను పనుల్లోకి తీసు కుంటూ, చట్టాన్ని ఉల్లంఘి స్తున్న ఒక సిమెంట్ బ్రిక్స్ యజమానిపై పోలీసులు సస్పెక్ట్ షీట్ నమోదు చేశా రు. ఉప్పల్, గాంధీనగర్ ప్రాంతానికి చెందిన బాకారం అరుణ్ మహేష్ అనే వ్యక్తి పీర్జాదిగూడలో 'శ్రీ బాలాజీ సిమెంట్ బ్రిక్స్' పేరుతో ఒక తయారీ కేంద్రాన్ని నిర్వహి స్తున్నాడు. గత కొంతకాలం గా ఈ తయారీ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా బాల కార్మికులను పనులకు నియమిస్తున్నట్లు ఫిర్యాదు లు రావడంతో అధికారులు దాడులు నిర్వహించారు. అయితే, వరుసగా కేసులు నమోద వుతున్నప్పటికీ నిందితుని వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని పోలీసులు గుర్తిం చారు. చట్టాన్ని ఏమాత్రం గౌరవించకుండా, నిబంధన లను బేఖాతరు చేస్తూ అతను తన వ్యాపారంలో బాల కార్మికులను కొనసా గిస్తునే ఉన్నాడు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపా లకు అడ్డుకట్ట వేయడం అత్యవసరమని భావించిన అధికారులు, నిందితుడిపై సస్పెక్ట్ షీట్ తెరవాలని నిర్ణయించారు. ఈ చర్యతో ఇకపై నిందితుని ప్రతి కదలి కను పోలీసులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిం చే యజమానుల పట్ల ఉపే క్షించేది లేదని, భవిష్యత్తు లో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత పోలీసు అధికా రులు హెచ్చరించారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సి.ఎస్. ఆదేశం







మేడ్చల్,మల్కాజ్గిరి/ జులై 30 /వన్ నేషన్ : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మరో రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్. పి లతో సి.ఎస్ సంజయ్ జాజు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ సి.వి ఆనంద్, అడిషనల్ డీజీ భగవత్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, గురువారం రాత్రి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున జిల్లాల్లో పోలీసు వివిధ శాఖలతో సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుం డాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. కాగా, ఎల్.నినో ప్రభావం వల్ల సెప్టెంబర్ లోనూ వర్షపాతం తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొన్నందున వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా, కూరగాయలు పండిస్తే మార్కెట్ లో మంచి ధర ఉండడమే కాకుండా హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా కూడా కొనుగోలు చేయుంచ డం జరుగుతుం దని సి.ఎస్ అన్నారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించా లని సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో249 ప్రమాదకర జలాశయాలున్న పిక్‌-నిక్ స్పాట్స్ లను గుర్తించామని, మరో 167 పర్యాటక ప్రాంతాలను గుర్తించి భారీ వర్షాలు, వరదలున్న సమయంలో ఈ పర్యాటక ప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ శాఖ తగు చర్యలను చేపట్టిందని డీజీపీ సి.వి ఆనంద్ వెల్లడించారు. 12 కంపెనీల ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉండాలన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ కూకట్పల్లి నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం: ఎర్ర యాకయ్య



కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 30 (వన్‌నేషన్): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ప్రాంతంలోనీ వడ్డేపల్లి కమలమ్మ భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం, జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్, ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్ సంబంధించిన అంశాలపైన నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు.



ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత భీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి, ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేస్తుందని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతీ నెల నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, మేడ్చల్ జిల్లా ఈసీ మెంబర్ కొండల్ రెడ్డి, టిడబ్ల్యూజెఎఫ్ కూకట్పల్లి జనరల్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఈసీ మెంబర్స్ సుజాత, నవీన్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికి తోడుగా... అందానికి చిరునామాగా...

## - గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాలో స్కందా సొల్యూషన్స్ ప్రత్యేక ఆకర్షణ - ప్రీమియం ఎఫ్ఆర్‌పీ ప్లాంటర్స్‌తో సందర్శకుల మనసు గెలుచుకుంటున్న స్కందా సొల్యూషన్స్ - ఇళ్లు, కార్యాలయాలు, హోటళ్లు, రిసార్టులు, గార్డెన్లకు అత్యాధునిక డిజైన్లలో నాణ్యమైన ఎఫ్ఆర్‌పీ ఉత్పత్తులు - నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో నాలుగు రోజుల పాటు సందర్శకులకు ప్రత్యేక ఆఫర్లు





హైదరాబాద్, జులై 30 (వన్‌నేషన్): హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక లిగ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాలో ప్రముఖ ఎఫ్ఆర్‌పీ ఉత్పత్తుల తయారీ సంస్థ లిలిస్కందా సొల్యూషన్స్‌లి సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రకృతి ప్రేమికులు, గార్డెనింగ్ అభిరుచి కలిగినవారు, ఇంటీరియర్ డెకరేషన్‌ను ఇష్టపడేవారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం ఎఫ్ఆర్‌పీ ప్లాంటర్స్, డిజైనర్ పాట్స్, కస్టమైజ్డ్ ఎఫ్ఆర్‌పీ ఉత్పత్తులు, ఎఫ్ఆర్‌పీ ట్యాంకులు, లైనింగ్ వర్క్స్‌తో సంస్థ తన ప్రత్యేకతను చాటుతోంది. అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ ఎఫ్ఆర్‌పీ ఉత్పత్తులు తేలికగా ఉండటంతో పాటు, ఎక్కువ కాలం మన్నికగా ఉండటం, వర్షం, ఎండ, తేమ వంటి వాతావరణ పరిస్థితులను సులభంగా తట్టుకోవడం, తుప్పు పట్టకపోవడం, తక్కువ నిర్వహణతో ఎక్కువకాలం కొత్తదనాన్ని నిలుపుకోవడం వంటి విశేష లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇండోర్, అవుట్‌డోర్ గార్డెన్లు, కార్పొరేట్ కార్యాలయాలు, విల్లాలు, అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, రిసార్టులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఇవి ఎంతో అనువుగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.





ఈ సందర్భంగా స్కందా సొల్యూషన్స్ యజమాని, మేనేజింగ్ డైరెక్టర్ లివి. విజయ్‌కుమార్‌లి మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆ మొక్కలకు అందమైన, నాణ్యమైన ప్లాంటర్స్‌ను అందించడం మా బాధ్యత. వినియోగదారులకు ప్రపంచ స్థాయి నాణ్యతతో కూడిన ఎఫ్ఆర్‌పీ ఉత్పత్తులను అందించడమే మా లక్ష్యం. గృహ అవసరాల నుంచి భారీ కమర్షియల్ ప్రాజెక్టుల వరకు అన్ని రకాల కస్టమైజ్డ్ ఎఫ్ఆర్‌పీ సొల్యూషన్స్‌ను అందిస్తున్నాం" అని తెలిపారు.

నాలుగు రోజుల పాటు జరుగుతున్న ఈ నర్సరీ మేళాలో తమ స్టాల్‌ను సందర్శించి, నాణ్యమైన ఉత్పత్తులను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటీరియర్ డెకరేషన్ రంగాలకు సంబంధించిన వినూత్న ఉత్పత్తులు ప్రత్యేక ధరల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్కందా సొల్యూషన్స్ ప్రధాన కార్యాలయం లిచర్లపల్లి, హైదరాబాద్లో ఉందని, ఎఫ్ఆర్‌పీ ప్లాంటర్స్, కస్టమైజ్డ్ ఉత్పత్తులు, బల్క్ ఆర్డర్లు, ప్రాజెక్టుల కోసం 9948221999 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

నాణ్యతకు నిదర్శనం, విశ్వసనీయతకు చిరునామా, ఆధునిక డిజైన్లకు ప్రతీకగా నిలుస్తున్న లిస్కందా సొల్యూషన్స్‌లి గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాలో సందర్శకుల ప్రశంసలు అందుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.